# <u>యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కు విదేశీ వ్యవహారాల రాజ్య మంత్రి ఏం. జె. అక్బర్ అధికార పర్యటన (10-11 ఏప్రిల్, 2017)</u>

ఏప్రిల్ 07, 2017

1. విదేశీ వ్యవహారాల రాజ్య మంత్రి ఏం. జె. అక్బర్ 10-11 ఏప్రిల్, 2017 లలో యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ కు అధికార పర్యటన పై వెళ్తున్నారు.
2. ఈ పర్యటన లో, ఆయన తన UAE సహచరులతో మరియు ఇతర UAE నేతృత్వంతో సమావేశమయి ద్వైపాక్షిక, ప్రాంతీయ మరియు పరస్పర ఆసక్తి కలిగిన అంతర్జాతీయ అంశాలపై అధికార చర్చలు జరుపుతారు. ఈ పర్యటనను ఆయన అబు ధాబి లో జరిగే వార్షిక ఫోరం ఫర్ ద UAE's అంబాసిడర్స్ లో ప్రసంగించేందుకు కూడా ఉపయోగించుకుంటారు.
3. నిరంతర ఉన్నత స్థాయి రాకపోకలతో మరియు ఇరు ప్రజల మధ్య విస్తృత సంబంధాలతో ముడిపడిన భారత్ మరియు UAE సంబంధాలు బాగా దగ్గరివి మరియు అనేక కోణాలు కలిగిన ద్వైపాక్షిక బంధాలు. ఈ మధ్య జరిగిన ప్రధాన మంత్రి నరేంద్ర మోది ఆగష్టు 2015 UAE పర్యటన, ఫిబ్రవరి 2016 లో భారత్ కు జరిగిన అబు ధాబి క్రౌన్ ప్రిన్స్ హిస్ హైనెస్ శేఖ్ మహమ్మద్ బిన్ జయేద్ అల్ నఃయన్ పర్యటన, మరియు జనవరి 2017 లో రిపబ్లిక్ డే ఉత్సవాలకు ముఖ్య అతిధిగా క్రౌన్ ప్రిన్స్ చేసిన పర్యటన ఈ బంధాన్ని ఒక సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్య స్థాయికి తీసుకు వెళ్ళాయి.
4. US$ 50 బిలియన్లతో సమతూకంగా వున్న మన ద్వైపాక్షిక వాణిజ్యం UAE ను మన మూడవ అతి పెద్ద వాణిజ్య భాగస్వామిగా నిలబెట్టగా, UAE కు మనము అతి పెద్ద వాణిజ్య భాగస్వామి. విదేశీ డైరెక్ట్ పెట్టుబడుల విషయములో UAE భారత్ లో అతి పెద్ద పెట్టుబడిదారులలో ఒకరు. భారత్ ఎనర్జి సెక్యూరిటి కు అది గణనీయంగా

దోహదపడుతున్నది మరియు 2015-16 లో ఆ దేశం మనకు ఐదవ అతి పెద్ద ముడి చమురు సరఫరాదారు.

5. దాదాపు 2.6 మిలియన్ల బలమైన మరియు శక్తివంతమైన భారత నాగరికుల సమూహం UAE లో అతి పెద్ద ప్రవాసీ సమూహం. అతిథి దేశ అభివృద్ధికి వారు చేస్తున్న సానుకూల సేవలు చక్కగా గుర్తించబడ్డాయి మరియు మన అద్భుత ద్వైపాక్షిక బంధానికి ముఖ్యమైన బాసటగా నిలిచాయి.
6. UAE తో మన పరస్పర లాభదాయక బంధాలను మరింత పదిలపరచటానికి ఈ పర్యటన ఒక మంచి అవకాశం ఇవ్వగలదు.

న్యూ ఢిల్లీ
ఏప్రిల్ 07. 2017